


# యమున కాదు గంగ

నంద్యాల లలిత

సాయంత్రం పని మనిషి కేకతో మెలకువ వచ్చింది గంగకు. భర్త పూరీలు చేయమని చెప్పిన విషయం జ్ఞాపకం వచ్చి పనిమనిషి చేత గోధుమ పిండి తెప్పించింది.

గంగ, శ్యామ్‌ల వివాహమై రెండు నెలలయింది. వారిది అన్యోన్యమైన దాంపత్యం. వారి సంసారం ప్రశాంతంగా సాగిపోతూంది.

'ఆయన వచ్చే వేళయింది. పూరీలు చేయాలి' అనుకూంటూ వంటింట్లోకి నడిచింది గంగ. గోధుమ పిండి పొట్లం విప్పి కాగితం పారవేయబోతూ దానిలో భర్త ఫోటో చూసి ఆగిపోయింది. ఆతృతగా చదవసాగింది. చదువుతున్న కొద్దీ ఆమె ముఖం కోపంతో ఎర్రబడసాగింది. అన్యమనస్కంగా ఎలాగో పూరీలు చేయడం పూర్తి చేసింది.

** ** **

"గంగా! అర్జంటుగా నేనిప్పుడే క్యాంపు వెళ్ళాలి. త్వరగా బట్టలు సర్దు" వస్తూనే హడావుడి పెట్టేశాడు శ్యామ్.

"ఆ సర్దుతానులెండి" ముభావంగా జవాబిచ్చింది గంగ.

భార్య ముభావాన్ని గమనించక "ఊ-- త్వరగా టిఫిన్ పెట్టు టైమ్ అయింది" మళ్ళీ తొందర చేశాడు.

గంగ ఏమీ మాట్లాడలేదు. అతనికి టిఫిన్ పెట్టి మౌనంగా సూట్‌కేస్ సర్దసాగింది.

క్యాంపు వెళతానంటే ' ఏ వూరికి? ఎప్పుడు వస్తారు? త్వరగా వచ్చేయండి. మీరు లేకుంటే ఇంట్లో నాకేమీ తోచదు' అంటూ గుమ్మం దాటే వరకు చెప్తుండే భార్య ఏమీ మాట్లాడక మౌనంగా వుండటం శ్యామ్‌కు ఆశ్చర్యాన్ని కలిగించింది.

"ఏం గంగా! అలాగున్నావు? ఒంట్లో బాగోలేదా?" ఆదుర్దాగా అడిగాడు.

" ఏమీ లెదులేండి. బాగానే వున్నాను" అంది గంగ అంతటితో సంభాషణ తుంచివేస్తూ.

** ** **

రాత్రి పన్నెండు గంటలయింది. శ్యామ్ క్యాంపు వెళ్ళాడు. గంగకు నిద్ర పట్టలేదు. ఏవో ఆలోచనలు మనసులో ముసురుకుంటున్నాయి. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. గడియారం టిక్ టిక్‌లు తప్ప మరే శబ్దమూ లేదు. అప్పుడప్పుడూ కుక్కల అరుపులు వినిపిస్తున్నాయి. ఒంటరిగా వున్న గంగకు కొంచెం భయమనిపించింది. కానీ తెచ్చిపెట్టుకున్న ధైర్యంతో నిద్రకు ఉపక్రమించింది.

ఇంతలో నిశ్శబ్దాన్ని ఛేదిస్తూ తలుపు తట్టిన శబ్దమయింది. గంగ ఉలిక్కిపడింది. శరీరం ఒక్కసారిగా చల్లబడింది. మళ్ళీ తలుపు శబ్దమయింది.

"ఎవరూ?" అంది తడబాటుగా వణికే గొంతుతో.

"నేనే".

భర్త గొంతువలె అనిపించింది గంగకు.

వెంటనే ఏమీ అనుమానం లేకుండా తలుపు తెరిచి కెవ్వున కేక వేసింది. క్షణంపాటు గుండె కొట్టుకోవడం ఆగినట్లయింది.

బయట ఒక ముసుగు వ్యక్తి నిలబడి వున్నాడు. అతని చేతిలో పిస్తోలుంది.

"ఊ.. అరవక. మర్యాదగా నీ నగలన్నీ ఇచ్చేయ్. అరచి అనవసరంగా ఈ పిస్తోలుకు పని కలిపించకు" కర్కశంగా అన్నాడావ్యక్తి.

గంగ శరీరం సన్నగా కంపిస్తూంది. వణుకుతూనే నగలన్నీ ఒక్కొక్కటిగా అతని చేతిలో పెట్టింది.


"గుడ్. అలా వుండాలి. ఇప్పుడు నేను వీధి మలుపు తిరిగే వరకు అరిచి గలభా చేసినావంటే కాల్చేస్తా. జాగ్రత్త." అని వేగంగా వీధి మలుపు తిరిగి క్షణంలో మాయమయ్యాడు.

గంగకసలు అరిచేదానికి కూడా శక్తి లేదు. గొంతు తడారిపోయింది. అతను వెళ్ళినవైపే పిచ్చిదానిలా చూస్తుండిపోయింది.

** ** **

భర్త క్యాంపు నుండి రాగనే భోరున ఏడుస్తూ అతని గుండెలపై వాలిపోయింది గంగ.

"ఏమిటి గంగా! ఏమైంది?" మామూలుగా అడిగాడు శ్యాం. అతని గొంతులో కంగారు లేదు. కానీ గంగ అదేమీ పట్టించుకునే స్థితిలో లేదు.



శ్రీమతి అన్నపూర్ణ

వెక్కుతూ రాత్రి జరిగిన సంఘటనంతా చెప్పింది. ఆమె గొంతు దుఃఖంతో పూడిపోయింది.

శ్యామ్ "నీవతణ్ణేమీ ఎదిరించలేదా? అతని భరతం పడతావనుకున్నాను" అన్నాడు నవ్వుతూ.

భర్త ధోరణి గంగకర్థం కాలేదు. విస్తుపోతూ, "అదేమిటండీ అలాగంటారు. నగలు పోయి నేనేడుస్తుంటే మీరింత నింపాదిగా ఎలా నవ్వగలుగుతున్నారు? పైగా ఎదిరించలేదా అని వేళాకోళమాడుతున్నారు" అంది.

"అవును గంగా! నీవు నా భరతం పడతావనుకొని నేను వెంటనే పారిపోయాను. నీవు నన్ను వెంటాడి పోలీసులకు పట్టించేవరకు నిద్రపోవనుకున్నాను" అన్నాడు శ్యామ్.

"మిమ్మల్నా?" తెల్లబోతూ అనుమానంగా అడిగిందామె. ఆమెకు విషయం అర్థం అయీ కాకుండా వుంది.

"అవును గంగా! రాత్రి వచ్చిన దొంగ నేనే" అన్నాడు శ్యామ్ అసలు విషయం బయట పెడుతూ.

"మీరా?..... ఎందుకలా చేశారు?" ఆశ్చర్యంగా అడిగింది.

"నిన్ను ఏడిపించాలని ఇలా చేశానే గానీ నీవింత భయపడతావను కోలేదు."

"అసలు నన్నెందుకు ఏడిపించాలనుకోవటం" ఉక్రోషంగా అడిగిందామె.

"మొన్న ఒకరోజు మా ఆఫీసు క్లబ్‌లో 'ఆంధ్రజ్యోతి' పాత పత్రిక తిరగేస్తుంటే అందులో నీ ఫోటో కనబడింది. వెంటనే ఆసక్తిగా చదివాను. నీవు "నేనే యమున అయితే ఆ దుర్మార్గుల భరతం పట్టి, చీల్చి చెండాడి, చావగొట్టి. చెవులు మూసి వారిని ప్రభుత్వానికి అప్పగించేవరకు నిద్రపోను" అని రాశావుగా. అది చదివి నీ సాహసం స్వయంగా పరీక్షించి అభినందించాలనుకొని యిలా చేశాను. సారీ. నిన్నింత బాధ పెట్టవలసి వస్తుందని అనుకోలేదు" అన్నాడు నిజంగా బాధపడుతూ.

గంగ మనసు తేలికపడింది. వెంటనే కోపంగా "మీరు మాత్రం ఎలీనా ఎదురైతే పెళ్ళి చేసుకుంటానని రాయలేదా? అంత అందాలరాశి కావాలనుకుంటే నన్నెందుకు చేసుకున్నారు" అంది.

భార్య ముభావానికి కారణం అర్థమైంది శ్యామ్‌కు. అతడు పెద్దగా నవ్వుతూ, "ఓ...అదా సంగతి. పిచ్చి గంగా! అసలు ఎలీనా అంటూ నిజంగా వుంటే యిప్పుడామె వచ్చి నన్ను పెళ్ళిచేసుకోమని బతిమలాడినా నేను చేసుకోను. సరేనా. అయినా నీవు అది చదివి బాధపడుతున్నావా? అందుకే అమాయ ముందు పుట్టి తరువాత ఆడది పుట్టిందన్నారు" అన్నాడు భార్య అమాయకత్వానికి లోలోన నవ్వుకుంటూ.

"ఊ... చాల్లెండి మీ పరిహాసాలు. నన్నింత ఏడిపించినందుకు ఇప్పుడు నన్ను పిక్చర్‌కు పిల్చుకొనిపోకుంటే నిజంగా మీ భరతం పడతాను" అంది బెదిరిస్తూ.

"అరె...ఎలీనాను పిల్చుకొని పోతానని మాట ఇచ్చేశానే. ఇప్పుడెలా?" అన్నాడామెను ఉడికిస్తూ.

గంగ ఉక్రోషంగా "నాకే ఎలీనా ఎదురైతే ముందు దాని భరతం పడతాను" అంది ఆ ఊహలోని మనిషిపై కక్ష పెంచుకుంటూ.


వెలువడినవి!

* యువతరంలో అసంతృప్తి ఉప్పెన, అరాచక ధోరణులు, ఇలాంటి ఎన్నో సమస్యలపై
మాదిరెడ్డి సులోచన తుది ఆఖరి నవల
పద్మవ్యూహం (ఆదివారం సీరియల్) - రూ. 20/-
* మైనంపాటి భాస్కర్
మనీ బాంబ్ (ఉదయం సీరియల్) - రూ. 20/-
* యర్రంశెట్టి శాయి
ఎంతెంత దూరం (జ్యోతి మాసపత్రిక నుంచి) - రూ. 16/-
* పోల్కంపల్లి శాంతాదేవి
ఈ చరిత్ర ఇంకెన్నాళ్ళు (డైరెక్ట్ నవల) - రూ. 16/-
* మాదిరెడ్డి సులోచన
శ్రీ నిలయం (పునర్ముద్రణ) రూ. 18/-
నెరజాణలు మగధీరులు (పునర్ముద్రణ) - రూ. 16/-

మీకు కావలసిన పుస్తకం ధర M.O. చేయండి. పోస్టు ఖర్చులకు V.P.లో పుస్తకం పంపుతాం!
NBH 85/5

నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్, విజయవాడ-520 002

జనవరి 20 విడుదల!
మల్లాది వెంకటకృష్ణమూర్తి
ప్రేమనవలావల... సావిరహే




ప్రేమ పాఠాలు నేర్పే కాలేజీలు ఎక్కడున్నాయి?
"సావిరహే" చదివితే చాలు... ప్రేమలో పండితులవుతారు!

టీనేజర్స్! హారాముషార్!
మల్లాది వారి
ప్రేమతుషారం....
సావిరహే
ప్రేమికుల విందు!
పెళ్ళయిన వారికి
పసందు!

ఉదాసీనతకి
ఫుల్ స్టాప్....
ఉత్సాహానికి
నాన్ స్టాప్....
భార్యా భర్తలకి
గ్రీన్ సిగ్నల్....
మల్లాది వారి
మందాకిని

శ్రీ మహాలక్ష్మి బుక్ ఎంటర్‌ప్రైజెస్
మ్యూజియం రోడ్, విజయవాడ-2. Ph: 63322